ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేటు

	స్థానిక ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-88	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు :— సర్క్యులేషన్ మేనేజర్

"ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

కాలమొకటి	24వ సెం మీ వరకు సెం మీ 18	4-00
కంటాక్ట్	261 సెం మీ 12 నెలలకు	3-00
కంటెపిటి ఇండిగ్రి కోర్టు నోటీసులు		5-00
కంటెపిటి అధ్యక్షవిన్యాసాల సెం మీ	రు	4-00
ప్యానెల్స్ కాలమొకటి	రు	80/-
కంటాక్ట్ 121 ప్యానెల్ 12 నెలలు	రు	25/-

సర్చార్జ 10% అదనం

వివరాలకు అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

112847

సంపుటి: 13 సంచిక 127 * సికిందరాబాద్ 27—2—1973 మంగళవారం *

6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

ఆంధ్ర వేర్పాటు వాదులు కాంగ్రెస్ నుండి నిష్క్రమించే తలంపు విరమణ

ధన్యవాదాల తీర్మానానికి సవరణ ప్రతిపాదించే యోచనను కూడా స్వస్తి

ఎన్.జి.రంగాకు ఎస్. డి. శర్మ ఆహ్వానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 (పి టి ఐ.)

ఆంధ్ర కాంగ్రెస్ వాయకుడు శ్రీ ఎన్ జి రంగాను తర్పాలకోసం ఢిల్లీ రావలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్ శర్మ ఆహ్వానం పంపుతున్నట్టు ఇక్కడ తెలియవచ్చింది.

శ్రీ చంద్రజిత్ యాదవ్ శ్రీ రంగాతో టెలిఫోన్ ద్వారా మాట్లాడుతూ కూడా ఆహ్వానం పంపుతున్నట్టు తెలియవచ్చింది.

పార్లమెంటులో ప్రత్యేకవర్గంగా కూర్చోవాలన్న నంకల్పాన్ని ఆంధ్ర కాంగ్రెస్ వేర్పాటువాద ఎంపీలు విరమించుకోవడం వెనువెంటనే శ్రీ రంగాకు ఆహ్వానం రావడాన్ని బట్టి అంతకుముందు అనేక అంశాలు గురించి సౌకర్యంగా చర్చ జరిగినట్టు తెలుస్తున్నది

శ్రీఎస్ డి శర్మ శ్రీ వి వి సుబ్బారెడ్డికి కూడా ఆహ్వానం పంపుతున్నారు కాని ప్రధాని ఆహ్వానిస్తే తప్ప ఆయన ఢిల్లీ వస్తారని స్పష్టంచేసారు

వేర్పాటువాదులు రేపు వాగార్థనసాగర్‌లో సమావేశమై ఢిల్లీచర్చలకు వెళ్లే విషయంలో నిర్ణయం గైకొంటారని ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది

సమస్యను కూలంకషంగా పరిశీలిస్తా మన్న ప్రధాని
హామీ సంతృప్తిని కలిగించినదని వివరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26 [యు. ఎన్. ఐ]

లోక్‌సభలో వేరుగా కూర్చోవాలన్న తలంపును రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సవరణ ప్రతిపాదించే తలంపును ఆంధ్రవేర్పాటువాద సభ్యులు నేడు ప్రధానితో గంట సేపు చర్చలు జరిపిన తర్వాత విరమించుకున్నారు

ఈ సభ్యుల రాయబార వర్గానికి నాయకత్వం వహించిన శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ వేర్పాటువాదుల భావాలకు తగు ప్రాధాన్యత ఇస్తామని ప్రధానిహామీ ఇచ్చినారనీ ఆంధ్ర సమస్యపట్ల ఆమె అవలంబించనున్న వైఖరి తమకు సంతృప్తిని కలిగించినదని చెప్పారు

తమ కోరికను విరమించుకోలేదని ముందు పరిణామాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైనప్పుడు వేర్పాటువాదాన్ని తిరిగి చేపట్టగలమని శ్రీ సూర్యనారాయణ అన్నారు

ఆంధ్రలో ఆందోళన శాంతియుతంగా కొనసాగగలదని కాంగ్రెస్‌పార్టీ ప్రాథమిక సత్యాన్ని కి తామిచ్చిన రాజీనామాలు కూడా అధికారికంగా ఆమోదించబడేంతవరకు ఆందోళనలో పాల్గొంటామని అయితే అన్నారు.

ప్రధాని వారి వాదాన్ని పూర్తిగా విన్నారు. రాజీనామాలు ఉపసంహరించుకొమ్మని కోరారు

ఆంధ్ర సమస్యను అన్ని దృక్కోణాల నుండి పరిశీలిస్తామని ప్రధానిహామీఇచ్చారనే అంధ్ర వదేశ్ విభజనవల్ల ఇతర రాష్ట్రాలలో రాగల పరిణామాలను దృష్టిలోఉంచుకునే ఈ సమస్యపై నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని అన్నారు. ఉత్తర వదేశ్ రాష్ట్రాన్ని విభజించాలని భారతీయ క్రాంతిదళ్ నాయకుడు శ్రీ చరణ్‌సింగ్ చేసిన ప్రకటనను ఆమె ప్రస్తావించారు రామన్న ఎన్నికలపై దృష్టిఉంచి ఆయన ఈ వాదం లేవదీశారన్నారు.

అయితే తెలంగాణా ఆంధ్ర ప్రజల కోరికను ప్రధాని మన్నిస్తారని నిశ్చయిస్తున్నానని శ్రీ సూర్యనారాయణఅన్నారు

ప్రధానితో చర్చలలో శ్రీ ఆంధోనిరెడ్డి ధన్యవాదాల తీర్మానానికి సవరణ ప్రతిపాదించడానికి అనుమతించాలని కోరగా ప్రధాని అలాచేసే విద్రోహపు పరిస్థితి ఉత్పన్నం కాగలదని హెచ్చరించారు ఒకవేళ పార్టీ [illegible] సవరణ ఎలాగూ ఓడిపోతుందని గనుక దానితో వేర్పాటుకు వ్యతిరేకంగా కాళ్ళతంగా పార్లమెంట్ ముందేసినట్టు అవుతుందని ప్రధాని ఈ వివరణదేనినమీదట సవరణను ప్రతిపాదించకూడదని సభ్యులు నిర్ణయించారు

కాంగ్రెస్ బలం

దేశంలోని ఏ పాంతంలోను ఆంధ్రలో నహా కాంగ్రెస్ బలం తగ్గరాదని ప్రధాని అన్నట్టు శ్రీ సూర్యనారాయణ చెప్పారు తమ విజ్ఞప్తినీ పార్లమెంట్ సభ్యుల విజ్ఞప్తినీ పాటించి ఆంధ్రలో ప్రజలు హింసాకాండకు ప్రసిద్ధి చెప్పడంవల్ల ఆమె హర్షాన్ని వ్యక్తపరచారు

కేంద్రం ఇంతవరకు సమైక్యరాష్ట్ర పరిధిలో నే పరిష్కారాన్ని అన్వేషిస్తూ ఉండగా ఇప్పుడు వేర్పాటును కూడా పరిశీలించడానికి అంగీకరించినదని అందుకే ప్రధానికో ర్కెకు సమ్మతించామని అన్నారు

సమితి కన్వీనర్ శ్రీ కె దుర్గాప్రసాదరావు ఆలోచించారు

పాలనోత్పత్తిదారులు వినియోగదారుల ఇతరసంస్థల విజ్ఞప్తిదృష్ట్యా ప్రభుత్వంతో ఎప్పుడైనా చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు పౌరధ్వ సంఘం ఒక తీర్మానంలో పేర్కొన్నది

రాష్ట్రపతి ప్రధాని, గవర్నర్ అత్యవసర మేరకు రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజనకు సూత్రప్రాయంగా సైనా అంగీకరించలేదని అందుకే తాము ఈనెల 28 తర్వాతకూడా సమ్మె కొనసాగించడానికి నిర్ణయించినట్టు తీర్మానంలో వివరించారు

పెదపాడువద్ద కారులో నాటుబాంబులు పోలీసుల స్వాధీనం

హైదరాబాద్ ఫిబ్రవరి 26 యు ఎన్ ఐ

పశ్చిమ గోదావరిజిల్లా పెదపాడు సమీపంలో ఎనిమిది నాటుబాంబులను తీసుకొని వెళ్తున్న ఒక కారును పోలీసులు పట్టుకున్నారు

బాంబులను పోలీసులు స్వాధీనపరుచుకొని కారులోఉన్న తొమ్మిదిమంది ఆంధ్ర సేన సభ్యులపై కేసు రిజిస్టర్ చేసారు

హౌరా-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రాకపోకలు నేడు పునఃప్రారంభం

హైదరాబాద్ ఫిబ్రవరి 26 (పి టి ఐ యు ఎన్ ఐ)

హైదరాబాద్-హౌరా హౌరా-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళ రాకపోకలను రేపటినుంచి పునఃప్రారంభిస్తారని దక్షిణ మధ్యరైల్వే ఒక ప్రకటనలో తెలిపింది.

విప్లవాత్మకకార్యక్రమం చేపట్టనున్నట్టు సుబ్బారెడ్డి ప్రకటన

విజయవాడ ఫిబ్రవరి 26 (పి టి ఐ)

వత్యేక ఆంధ్రకాంగ్రెస్ కార్యవర్గ సమితి రేపు ఒకరోజు జరుగుతున్నదనీ భవిష్యత్ కార్యక్రమాన్ని ఈ సమావేశంలో నిర్ణయిస్తామని సమితి అధ్యక్షుడు శ్రీ వి వి సుబ్బారెడ్డి నిన్న పాయంత్రం విజయపురిలో పత్రికావిలేకరులకు చెప్పారు

రాష్ట్రపరిస్థితిని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడయినా గురించి రాష్ట్రవిభజనకు చర్యలు గైకొంటుందని ఆశిస్తున్నానని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు "చర్చలకోసం ఢిల్లీ వెడతారా?" అని ఒక విలేకరి ప్రశ్నించగా ప్రధానమంత్రి నుండి ఇంకా తనకు ఆహ్వానం రాలేదని ఆయన సమాధానమిచ్చారు

ఏమిటేసినా ప్రధానియేబేయాలి కాబట్టి కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి కేంద్రంలోని ఇతర నాయకులను కలిసి వయోజనం ఏముందుందని శ్రీసుబ్బారెడ్డి అన్నారు అయితే ప్రధాని ఆహ్వానం రావడానికిముందు సి ఆర్ పి ఉపసంహరణ పూరికాలాలని శ్రీసుబ్బారెడ్డి నొక్కి చెప్పారు సి ఆర్ పి. వారిని కారణాలలోకి పంపించివేసామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఇంకాచాలా మంది బయట తనిపిపిస్తున్నారనీ భవిష్యత్తులో తాము చేపట్టే కార్యక్రమం విప్లవాత్మకంగా ఉంటుందని ఆయనఅన్నారు అంతకంటె వివరంగా చెప్పడానికి ఆయన నిరాకరించారు

పోల ప్రాజెక్టు నీళ్ళబంది సమ్మె కొనసాగింపు

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుచేయాలని కోరుతూ తమ సభ్యులు చేస్తున్న సమ్మెను విరవధికంగా కొనసాగించాలని మిల్క్ ప్రాజెక్టు నీళ్ళబంది కార్మికుల పౌరధ్వ సంఘ సమావేశంలో నిర్ణయం గైకొన్నారు

పనిలో చేరిన ప్రాజెక్టుకుచెందిన కొంతమంది అధికారులు నీళ్ళబంది. కార్మికుల మధ్య వివాదాలను సృష్టిస్తున్నారని ప్రాజెక్టు నీళ్ళబంది, కార్మికుల సంయుక్తకార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ కె దుర్గాప్రసాదరావు ఆరోపించారు

పాలఉత్పత్తిదారులు వినియోగదారుల ఇతరసంస్థల విజ్ఞప్తిదృష్ట్యా ప్రభుత్వంతో ఎప్పుడైనా చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు పౌరధ్వ సంఘం ఒక తీర్మానంలో పేర్కొన్నది

రాష్ట్రపతి ప్రధాని, గవర్నర్ అత్యవసర మేరకు రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజనకు సూత్రప్రాయంగా సైనా అంగీకరించలేదని అందుకే తాము ఈనెల 28 తర్వాతకూడా సమ్మె కొనసాగించడానికి నిర్ణయించినట్టు తీర్మానంలో వివరించారు

బీహార్ విధానసభ సమావేశంలో కరపత్రాల విసరివేత

పాట్నా ఫిబ్రవరి 26 (యు ఎన్ ఐ)

బీహార్ ఉభయ శాసనసభల సంయుక్త సమావేశం నేడు ప్రారంభంకాగానే సభలో కొందరు కరపత్రాలను విసరివేసారు ఈ సందర్భంగా ఇద్దరు సమాజ్‌వాది యువజన సభ కార్యకర్తలను అరెస్టు చేసారు

బీహారీ ముస్లింల పునరావాసానికి భుట్టో సంసిద్ధత

కాట్మండు ఫిబ్రవరి 26 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్‌లోని బీహారీ ముస్లిం పునరావాసానికి పాకిస్తాన్ సిద్ధంగా ఉన్నదని ప్రెసిడెంట్ భుట్టో వత్యేకదూత కురేషీ హామీద్వారా తెలిసినట్టు అన్నారు అతడిక అనే ఒక కాందిశీకుడు నేపాల్ పత్రికకు ఒక లేఖద్వారా తెలిపాడు.

పాకిస్తాన్‌కు వెళ్ళిపోదలచిన కాందిశీకులు ఇక్కడి పాక్ రాయబార కార్యాలయంలో ఇబ్బందులు ఎదుర్కొనవలసివస్తున్నట్టు అతను తెలిపాడు

కాందిశీకులు 800 కిలోమీటర్ల భారత-నేపాల్ సరిహద్దును దాటి ఇక్కడినుండి పాకిస్తాన్‌కు వెళ్ళిపోవడానికి వయత్నిస్తున్నారు నేపాల్ తటస్థదేశం కాబట్టి పాకిస్తాన్‌కు వెళ్ళిపోదలచుకున్నవారు అక్కడికి చేరుకుంటున్నారు

ఈ ఏడు 36 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తిఅయ్యే సూచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26 పి టి ఐ

దేశంలో ఈ సంవత్సరం చక్కెర ఉత్పత్తి 31 లక్షల టన్నుల వరకు ఉండవచ్చునని నేడు లోక్‌సభలో శ్రీ మండల్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆహార శాఖ సహాయ మంత్రి శ్రీ షేర్ సింగ్ తెలియచేసారు చక్కెర ఉత్పత్తి ఇప్పుడు హెచ్చడం ప్రారంభమైనదని ఆయన అన్నారు

చక్కెర మిల్లుల యజమానులు నుండి వసూలుచేసిన విరాళాలు సేకరిస్తున్నదని శ్రీ హెచ్ వి కర్‌లాయ్ చేసిన ఆరోపణలను మంత్రి తోసి పుచ్చారు

లేవీ చక్కెర ధర తగ్గే అవకాశాలు లేవనీ టారిఫ్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా ఈ ధర నిర్ణయం చేయడం జరిగిందని నేడు లోక్‌సభలో వాటి పూర్వభాగంగా ఇచ్చిన ఒక సమాధానంలో పేర్కొన్నారు

ఇద్దరు ఎక్సైజ్ అధికారులసస్పెన్షన్ :
సూర్యాపేటలో కల్తీసారా విక్రయించిన ఆరుగురు వ్యాపారస్తుల అరెస్టు

(మన భూమి బ్యూరో)

హైదరాబాద్ ఫిబ్రవరి 26

సూర్యాపేటలో కల్తీ సారా విక్రయించిన ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసారనీ ఐదారు ముగ్గురి కోసం గాలిస్తున్నారనీ అధికార వర్తమానం ఒకటి నేడిక్కడ విలేకరులకు చెప్పారు ఇద్దరు ఎక్సైజ్ అధికారులను సస్పెండ్ చేసారు.

మెస్సర్స్ కల్తీ సారా తాగి మృతిచెందిన వారి సంఖ్య 60 మందికి పెరిగిందని ఆ ప్రతినిధి చెప్పారు

60 మంది మృతి చెందినట్టు అనధికార వార్తలు తెలియజేస్తున్నాయి

డిసెంబర్ 24వ తేదీన ఈ సంఘటన జరిగిన తర్వాత వర్తమాన దినపత్రికల నుండి సారా సూర్యాపేటకు సరఫరా అయిందనీ ఐదారు దొంగ సారాను పీపీలు తాగి ఉంటారనీ ఈ ప్రతినిధి వివరించారు

ఈ 60 మందిలో ఒకరు నగరంలోని ఉస్మానియా ఆసుపత్రిలోను ఇద్దరు వల్లగొండలోను మరో ముగ్గురు సూర్యాపేట సమీపానగల పిల్లలమర్రి గ్రామంలోను మిగతా వారు సూర్యాపేటలోను మృతి చెందారని ఆ ప్రతినిధి చెప్పారు

సూర్యాపేటలోని తాలూకా ఆసుపత్రిలో 516 మందిని చేర్చారనీ వీరిలో 96 మంది ఇంకా చికిత్స పొందుతున్నారనీ జ్వర చికిత్సాలయ డాక్టర్ ఎన్ రామచందర్ రావు నాయకత్వాన వచ్చిందు మంది డాక్టరు అక్కడికి వెళ్ళారని ఈ ప్రతినిధి చెప్పారు

మృతుల కుటుంబాలకు ఐదు వందల రూపాయల మేరకు సహాయం చేయడానికి ఆ కుటుంబాల ఆర్థిక పరిస్థితుల గురించి వివరాలను సేకరిస్తున్నారు

రాష్ట్ర గవర్నరు నలహాదారు శ్రీ హెచ్ సి సరీన్ నేడు సూర్యాపేట వెళ్లి బాధితులను చూసి మధ్యాహ్నం తిరిగి వచ్చారు ఆయన వెంట డిప్యూటీ జనరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె ఎన్ శ్రీనివాసన్ కూడా ఉన్నారు

ఈ మధ్యాహ్నం రాష్ట్ర కౌమ్ బాంచి సూపరింటెండెంటు శ్రీ తుల్జారాజ్ వత్యేక స్క్వాడ్‌ను తీసుకొని సూర్యాపేట వెళ్లారు

ఈ సంఘటనపై పూర్తిగా చర్యలు చేయడానికి ప్రత్యేక విచారణాధికారుల బృందాన్ని నియమించారు

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు, మాజీ మంత్రులు శ్రీయుతులు కె వెంకటరావు, పి నరసారెడ్డి టి హయగ్రీవాచారి అమలాపురపు రెడ్డి ఎ వాసుదేవరావు, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి కె లక్ష్మీకాంతమ్మ నేడు సూర్యాపేట సందర్శించి పరిస్థితిగురించి స్వయంగా తెలుసుకున్నారు మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ వారు వేరువేరుగా ప్రకటనలు చేసారు

శాసనసభ్యులు శ్రీయుతులు పి గోవర్ధనరెడ్డి, జితేందర్‌రెడ్డి, బి ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యుడు శ్రీ కె ధర్మారెడ్డి తదితరులు కూడా సూర్యాపేట సందర్శించారు.

సారా వ్యాపారం చేసే వారు మనుషుల ప్రాణాలు తీసేటంత నిర్దయగా వ్యవహరిస్తారని తాను నమ్మలేకుండా ఉన్నానని సూర్యాపేటలో సంఘటన జరిగిన మైనదని కాంగ్రెస్ ఫోరమ్ అధ్యక్షుడు డాక్టర్ జె వెన్నారెడ్డి అన్నారు ఆయన నేడు సూర్యాపేటకు వెళ్ళి మృతుల కుటుంబాలకు తమ సానుభూతి తెలిపారు ఈ సంఘటనపై న్యాయ విచారణ జరపాలని ఆయన కోరారు.

నేడు నగరంలో యజ్ఞదత్త శర్మ ప్రసంగం

హైదరాబాద్ ఫిబ్రవరి 26

తెలంగాణా సంప్రదాయ సమితి అధ్వర్యంలో రేపు సాయం తంసులాన్‌బజార్ కాక్‌టవర్ వద్ద జరిగే సభలో అఖిలభారత ఆనందమార్గదర్శి శ్రీ యజ్ఞదత్తశర్మ ప్రసంగిస్తారు

రేపు మధ్యాహ్నం 2 గంటలకు సుల్తాన్ బజారులోని మెడికల్ ఆఫీసియేషన్ హాలులో తెలంగాణ సంప్రదాయ సమితి విద్యార్థి విభాగం సదస్సు జరుగుతుంది శ్రీ యజ్ఞదత్తశర్మ ప్రతినిధులనుద్దేశించి ప్రసంగిస్తారు.

ఉద్యమం అణచివేతకు కేంద్రం యత్నాలపట్ల ప్రగడకొటయ్య విచారం

విజయవాడ ఫిబ్రవరి 26 (పిటిఐ)

వత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని అణచివేసేందుకు భారత ప్రభుత్వం అనుసరిస్తున్న "పక్షపాతమైన వైఖరి" ఉద్యోగుల పట్ల ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ప్రగడకొటయ్య విచారం వెలిబుచ్చారు

అందువల్ల అసెంబ్లీని రద్దుచేయించి రాష్ట్రంలో సంక్షోభం సృష్టించవలసిన సమయం ఆసన్నమైనదనిఆయనఅన్నారు దీనివల్ల తిరిగి జరిగే ఎన్నికలలో వేలు రాష్ట్ర విభజనకు తమ అభిప్రాయాన్ని వ్యక్తంచేసేందుకు అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు

అంతాన్ని దృష్టిలో ఉంచుకో గలరనే నా దృఢ విశ్వాసం అని రాష్ట్రపతి చెప్పారు

దేశంలో అపారంగా ఉన్న అంగబలాన్ని రాజకీయ అయిన ఉపాధి సౌకర్యాలకల్పన ద్వారా ఉపయోగించుకోవడానికి తగిన కార్యక్రమాలను రూపొందించ కలిగినప్పుడు మాత్రమే మనం దీర్ఘకాలిన సాంఘిక మార్పులు యదార్థమౌతాయని దేశంలో పసారంగా ఉన్న రూపిని నీటి వనరులను గరిష్ఠ సాయిలో వాడుకోవడం ప్రధానావసరమని శ్రీ గిరి తమ వసంగంలో వివరించారు

సంప్రదాయ బద్ధమైన మన సమాజాన్ని ఆధునిక సమాజంగా తయారు చేయడం కోసం బృహత్తర కృషి సాగుతున్నదనీ సాంకేతిక శిక్షణ కార్యక్రమాలను భారీ ఎత్తున అమలు పరచడం ద్వారా ఆ కృషి విజయవంతం కాగలదని రాష్ట్రపతి చెప్పారు

నిరుద్యోగ సమస్య సవాలుకు ప్రతి గృహాన్ని ఒక కర్మాగారంగా ప్రతి ఎకరం రూపిని సస్యశ్యామల క్షేత్రంగా తయారు చేసుకోవడమే ఏకైక సమాధానం అందువల్ల విద్యార్థులను పూర్తయ్యే సరికి యువకుల భావిసాధి అయిన ఉపాధిచేపట్టగలిగే విధంగా విద్యావిధానాన్ని పునర్నిర్మించడము ముఖ్యావసరము విద్యావిషయక వత్రకాలను ఇక ముందు రూపొందించే [illegible]

పశ్చిమబెంగాల్‌లో కొత్త పన్నులులేని బడ్జెట్

కలకత్తా ఫిబ్రవరి 26 (యు ఎన్ ఐ)

పశ్చిమ బెంగాల్ నూతన బడ్జెట్‌లో కొత్త పన్నులేవీ విధించలేదు

ఆర్థిక మంత్రి శ్రీ శంకర్ ఘోష్ నేడు రాష్ట్ర అసెంబ్లీ సమర్పించిన 1973-74 సంవత్సర బడ్జెట్‌లో మొత్తం మీద ఏడు లక్షల రూపాయల లోటు చూపించారు

నెలూరులో 119 మంది అరెస్టు

నెలూరు ఫిబ్రవరి 26 (పిటిఐ)

వత్యేక ఆంధ్రరాష్ట్ర పోరాటకమిటీ కార్యాలయంవద్ద నేడు పికెటింగ్ జరిగిన సందర్భంగా 119 మంది ఆందోళన కారులను పోలీసులు అరెస్టు చేసారు

గోధుమల దిగుమతి ప్రారంభమైనదని లోక్‌సభలో ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26 పి టి ఐ

దేశంలోని ప్రస్తుత కొరత పరిస్థితిని ఎదుర్కోవడానికి కెనెడా అర్జెంటైనా అమెరికాలలో కొనుగోలు చేసిన గోధుమలు వైదా దిగుమతి ప్రారంభమైనదని చెపారు నౌకాశ్రయాన వెలో ఇక్కడికి వస్తుందని ఆహార వ్యవసాయ శాఖల సహాయ మంత్రి శ్రీ ఎ పి షిండే నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు

ఈ నెలలో రెండు లక్షల టన్నుల గోధుమలు వచ్చాయని వివిధ ప్రాంతాల నుండి గోధుమలు తీసుకు రావడానికి 71 నౌకలు ఏర్పాటు చేసామని శ్రీ షిండే చెప్పారు

అంతర్జాతీయ మార్కెట్‌లో భారత దేశం గోధుమలను అలస్యంగా కొనుగోలు చేసినందువల్ల ఎక్కువ ధర చెల్లించవలసి వచ్చినమాటనిజమేనా అని శ్రీవత్తేసిదేవరావు గారు అడిగారు

సాధ్యమైనంత త్వరలో దిగుమతులు చేసుకోవాలని వత్యేక ప్రభుత్వం నిర్ణయించినది. సెప్టెంబర్‌లోను తరువాత వర్షాలు పడక పోవడంవల్ల దిగుమతులు చేసుకోవలసి వచ్చినదని వంటలు గెబ్బతిన్నట్టు దుర్భిక్ష రాష్ట్రాలుగానే దిగుమతులు చేసుకోవాలని నిర్ణయించామని శ్రీ షిండే సమాధానం చెప్పారు

విప్లవాత్మకకార్యక్రమం చేపట్టనున్నట్టు సుబ్బారెడ్డి ప్రకటన

విజయవాడ ఫిబ్రవరి 26 (పి టి ఐ)

వత్యేక ఆంధ్రకాంగ్రెస్ కార్యవర్గ సమితి రేపు ఒకరోజు జరుగుతున్నదనీ భవిష్యత్ కార్యక్రమాన్ని ఈ సమావేశంలో నిర్ణయిస్తామని సమితి అధ్యక్షుడు శ్రీ వి వి సుబ్బారెడ్డి నిన్న పాయంత్రం విజయపురిలో పత్రికావిలేకరులకు చెప్పారు

రాష్ట్రపరిస్థితిని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడయినా గురించి రాష్ట్రవిభజనకు చర్యలు గైకొంటుందని ఆశిస్తున్నానని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు "చర్చలకోసం ఢిల్లీ వెడతారా?" అని ఒక విలేకరి ప్రశ్నించగా ప్రధానమంత్రి నుండి ఇంకా తనకు ఆహ్వానం రాలేదని ఆయన సమాధానమిచ్చారు

ఏమిటేసినా ప్రధానియేబేయాలి కాబట్టి కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి కేంద్రంలోని ఇతర నాయకులను కలిసి వయోజనం ఏముందుందని శ్రీసుబ్బారెడ్డి అన్నారు అయితే ప్రధాని ఆహ్వానం రావడానికిముందు సి ఆర్ పి ఉపసంహరణ పూరికాలాలని శ్రీసుబ్బారెడ్డి నొక్కి చెప్పారు సి ఆర్ పి. వారిని కారణాలలోకి పంపించివేసామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఇంకాచాలా మంది బయట తనిపిపిస్తున్నారనీ భవిష్యత్తులో తాము చేపట్టే కార్యక్రమం విప్లవాత్మకంగా ఉంటుందని ఆయనఅన్నారు అంతకంటె వివరంగా చెప్పడానికి ఆయన నిరాకరించారు

పోల ప్రాజెక్టు నీళ్ళబంది సమ్మె కొనసాగింపు

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుచేయాలని కోరుతూ తమ సభ్యులు చేస్తున్న సమ్మెను విరవధికంగా కొనసాగించాలని మిల్క్ ప్రాజెక్టు నీళ్ళబంది కార్మికుల పౌరధ్వ సంఘ సమావేశంలో నిర్ణయం గైకొన్నారు

పనిలో చేరిన ప్రాజెక్టుకుచెందిన కొంతమంది అధికారులు నీళ్ళబంది. కార్మికుల మధ్య వివాదాలను సృష్టిస్తున్నారని ప్రాజెక్టు నీళ్ళబంది, కార్మికుల సంయుక్తకార్యాచరణ

రైల్వే ఆస్తిని నష్టపరచే వారికి కఠినశిక్ష విధించడానికై చట్టం సవరణకు యోచన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 23 (పి టి ఐ)

ఆసోంలో భాషా అలర్లు ఆంధ్ర వదేశ్‌లో వేర్పాటు ఉద్యమంవల్ల రైల్వేలకు 20కోట్ల రూపాయల నష్టం సంభవించినది

ఈవిషయాన్ని రైల్వేల శాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ ఫయీజుద్దీన్ రాజ్యసభలో తెలియచరిచారు శ్రీ రామనహోయ్ మరి ఏడుగురు ఈ ప్రశ్న వేశారు. రైల్వేలకు చెందిన ఆస్తి రైల్వేల ద్వారా రవాణా అవుతున్న ప్రైవేట్ వస్తువుల ఆస్తి కోటి రూపాయల విలువ మేరకు నష్టమైందని చెప్పారు

రైల్వే ఆస్తులను ధ్వంసం చేసినవారికి మరింత కఠినశిక్ష విధించడానికి వీలుగా భారతీయ రైల్వేల చట్టాన్ని సవరించబోతున్నట్టు ఆయన నిర్ధారించారు.

బీహార్ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ప్రతిపక్షాల బహిష్కరణ

పాట్నా ఫిబ్రవరి 26 (యు ఎన్ ఐ)

బీహార్ ఉభయ శాసనసభల సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగాన్ని ఎస్ ఎస్ పి జనసంఘ్, పోలిస్టుపార్టీలు బహిష్కరించాయి

రాష్ట్రంలో దరలు అవినీతి అశాంతి పెరుగుదలలకు నిరసనగా తాము సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు ఈ పార్టీల నాయకులు రాష్ట్రగవర్నరుకు ముందట లేఖ వ్రాసారు.

పార్లమెంటు సభ్యుల ఆర్థిక వనరులపై నివేదిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26 (పి టి ఐ)

పార్లమెంటు సభ్యుల ఆర్థిక వనరులపై నివేదిక ఒకటి ఈ నెల 28 న లోక్‌సభ ముందు ప్రవేశపెడతారని ఆ నివేదిక ప్రకారం 1971 ఎన్నికలలో పోటీ చేసిన 1,000 మంది అభ్యర్థులలో 1,000 మంది ఎన్నికల ఖర్చు 1,000 రూపాయలు మాత్రమే అని చూపించారు

ముఖ్య గమనిక

విద్యుత్ సప్లయి కొరతవలన ది. 26-2-1973 నుండి షాపులు 7 గం॥ కే మూసి వేయవలెనని ప్రభుత్వము ఆదేశించినది. కావున కొనుగోలుదారులు మరియు అభిమానులు ఈ విషయమును గమనించి తమకు కావలసిన వస్త్రములను దీరె సంత వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల లోపుననే వచ్చి ఖరీదు చేయవలసినదిగా మనవి చేయుచున్నాము.

జూలూరి వీరేశలింగం

బెనారస్ సిల్క్ షాప్	టెక్స్‌టోరియం (గ్వాలియర్ షో రూమ్)	ఎంటర్ ప్రైజెస్ (ఎమిల్ షో రూమ్)
ఫోన్: 76545.	ఫోన్: 72310.	ఫోన్: 76545

జూలూరి మాన్షన్, జనరల్ బజార్, సికిందరాబాద్

(B.A.P.)

పంచాంగం

మంగళవారం–ఫిబ్రవరి 27

స్వస్తిశ్రీ శాంధ్రమాన పరీధావినామ సంవత్సర మాఘకృష్ణ దశమి రాత్రి గం. 2–56 నిం॥ వరకు తదుపరి ఏకాదశి మూల రాత్రి గం 10–16 నిం॥ వరకు తర్వాత పూర్వాషాఢ వర్జ్యం రాత్రి గం 8–28 నిం॥ నుండి గం. 10–16 నిం॥ వరకు

దినమంతయూ సర్వసాధారణముగా శుభము

ఉదయము పయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్త్రీకుశలేవనకూ, శుభరంగ సంబంధ విషయములకూ గృహప్రవేశ యందు మాన్పులకూ వ్యాపార సంబంధ విషయములకూ శుభము

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు భూములు కొనుగోలు చేయుటకూ వధూఅమలకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్త్రీకుశలేవనకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపార రంగము– వెండి బంగారములు యథాతథముగా నుండును మామిడి మూడు గింజలు. ప్రతి జనవరి పౌరులు స్థిర ధర పెచ్చును

ఆంధ్రభూమి

మంగళవారం, 27 ఫిబ్రవరి 1973

విప్లవ వాగ్దానాలు — అసలు నిజాలు

రాష్ట్ర విభజనోద్యమం ఆంధ్రలో తగ్గుముఖం పట్టిందనడం నిజం కాదన్నారు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు:– మొన్న ఆదివారంనాడు విజయవుర్లిలో[నాగార్జునసాగరీడామ్] విలేకరులతో యథాలాప గోష్ఠిలో శ్రీ సుబ్బారెడ్డిగారు చాలా విషయాలు ముచ్చటినూ. ఆందోళన ఉధృతం ఎప్పటిలాగే ఉందన్నారు:– ఐతే. త్వరలోనే ఉద్యమాన్ని పటిష్టం చేస్తారట:– పట్టు సడలని దాన్ని పటిష్టం చేయవలసిన అవసరం ఏముంది?– ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి యివాళ [మంగళవారం] సమావేశమై అనంతర కార్యక్రమాన్ని నిర్ణయిస్తుందటట:– అంతవరకూ తెలియచేసి. సమావేశం ఎక్కడ జరుగుతుందో చెప్పకుండా గోప్యంగా ఉంచారు:– దావరికం దేనికో అర్థంకాదు:– ఉద్యమాన్ని ఏ మార్గాలలో తీవ్రతరం చేసారో వివరాలలోకి పోలేదుగాని. "విప్లవాత్మకం"గా మాత్రం ఉంటుందన్నారు:– శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు "విప్లవం" ప్రసక్తి తీసుకురావడం యిది రెండవసారి [బహుశా మూడవసారి]– ఫిబ్రవరి 5వ తేదీలోగా కేంద్రం ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సూత్రప్రాయంగా అంగీకరించలేకపోతే. ఆంధ్రలో "విప్లవం" ప్రారంభమవుతుందన్నారు రెడ్డిగారు:– కేంద్రం అంగీకరించనూలేదు, విప్లవం రానూలేదు:– నిజం చెప్పాలంటే. ఫిబ్రవరి 5 తరవాత ఆంధ్ర ప్రాంతంలో ఆందోళన క్రమంగా దిగజారుతూ వచ్చింది:– తుసారైనా సుబ్బారెడ్డిగారు తన బాగ్దానం నేరవేర్చి "విప్లవ ప్రియుల" సరదా తీరుస్తారో లేదో వేచి చూడాలి:– అదటుంచి, ఆందోళనలో ప్రయోగించకుండా యింకా మిగిలిన "విప్లవ-నవి దానాలు" ఏమిటి చెప్మా?– కార్యాచరణసమం యివాళ సమావేశమై [ఎక్కడ తేనేమి] కొత్త అంశాల్ని ప్రకటిస్తారేమో– లేపోతుపో తెలియదా?

ఉభయ ప్రాంతాల వేర్పాటు కాంగ్రెస్ నాయకులూ, నిరాక్షేపణీయంగా విభజన ఆందోళనను కొనసాగించవచ్చును:– ప్రజా ఉద్యమాలు నడిపించడానికి వారికి సర్వహక్కులూ ఉన్నాయి:– ప్రజాబలం ఉంటే మరీ మంచిది:– ధ్యేయాన్ని సాధించవచ్చును:– ఉద్యమాలూ, ఆందోళనలూ, ప్రజాస్వామ్యజీవన విధానంలో ఓ భాగం:– ప్రజాస్వామ్య పరిరక్షణ అవసరమనుకున్నపుడు, ఆందోళనలన్నవి తప్పవు:– ఐతే. కొన్ని ప్రాథమికమైన విలువలూ, నియమాలూ, రాజకీయనాయకులు గౌరవించి, వాటిని శిరసావహించిననాడే నాగరిక, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోగలము:– సరే, ఇవాళ తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో ఉద్యమాలు నడుస్తున్నాయి:– తెలంగాణాలో ఒక రకంగా చూస్తే 1969 నుండి ఉద్యమం నడుస్తున్నట్టే లెక్క:– యీ ఉద్యమాలు ప్రత్యేకరాష్ట్ర నిర్మాణం కోసమే నడుస్తున్నా. యివి ఒకానొక ప్రత్యేకతను సంతరించుకున్నాయి:– ప్రత్యేక రాష్ట్రాల కోసం యిదివరలో నడిచిన,– యితర ప్రాంతాలలో నడిచిన, ఉద్యమాలకంటె విలక్షణమైనవి:– యిదివరకెన్నడూ, ఏ ఉద్యమంలోనూ, ప్రభుత్వోద్యోగులందరూ ఏకమొత్తంగా రంగంలో దూకలేదు:– రాజకీయ తీర్మానాలు ఆమోదించి. బాహాటంగా రాజకీయ పార్టీలతో కలిసి ఉమ్మడిగా వ్యవహరించలేదు:– ఆంధ్ర ఎన్‌జివోలు సుమారు 80 రోజుల నుండి సమ్మె చేసూ, ఆలిండియా రికార్డు స్థాపించారు:– తెలంగాణా ఉద్యోగులూ. ఆంధ్ర ఉద్యోగులూ, తమతమ హక్కుల కోసం న్యాయమైన ప్రయోజనాలకోసం, పోరాడుతున్నారు:– ఒకరి హక్కులు మరొకరి హక్కులకు భంగం:– అదొక విషాద పరిస్థితి:– కలిసి పనిచెయ్యడం అసాధ్యమని ఉభయులూ నిర్ణయించుకున్నారు:– మొదట్లో ద్వేషాలు పెరిగినా, క్రమంగా అవి చల్లారి, వేర్పాటుకోసం రెండు వర్గాలవారూ కలిసికట్టుగా పనిచేస్తున్నారు.

ప్రభుత్వోద్యోగులు యీ విధంగా రాజకీయాలలో దూకి, ఉద్యమాలలో కీలకపాత్ర నిర్వహిస్తున్నారు:– ఆంధ్ర ఎన్‌జివోల సమ్మె కాలపరిమితి లేకుండా కొనసాగుతున్నది:– ఆంధ్రలో వేర్పాటు ఉద్యమం తగ్గుముఖం పట్టిందనే అభిప్రాయాన్ని ఖండిస్తూ. శ్రీ బి. వి సుబ్బారెడ్డిగారు ఎన్‌జివోలకు సమ్మె విరమించుకునే ఉద్దేశం లేదనీ, కొనసాగిస్తారనీ, అన్నారు:– ఎన్‌జివోలు సమ్మె చేస్తున్నంతకాలం వేర్పాటు కాంగ్రెస్ నాయకులు ఉద్యమం విషయంలో నిశ్చింతగా ఉంటారన్నమాట:– అంటె అర్థమేమిటి?– కీలకం అంతా ఎన్‌జివోల చేతుల్లో ఉంది:– వేర్పాటు కాంగ్రెస్ నాయకులు కేవలం ఎన్‌జివోల సమ్మెకాలాన్నే నమ్ముకున్నారు:– ఉద్యోగులు కనుక సమ్మె మానేస్తే. ఉద్యమం తాస్తా చప్పగా చతికిలబడుతుంది:– ఐతే వాళ్ళు మాత్రం ఎంతకాలంసమ్మె చేయగలరు?– అర్థికంగా నీరసపడి, లోలోపల బాధపడుతున్నారు:– త్యాగానికి సైతం హద్దు అనేది ఉంటుందిగదా?–ఎవరికోసంత్యాగం, దేనికోసం త్యాగం?– కాంగ్రెస్ పెద్దల కెవరికీ ఆర్థిక బాధలులేవు:– ఎన్‌జివో నాయకులకు కూడా అలాంటి యిబ్బందులున్నట్టు కనబడదు:– అర్థకులే సతమతమైపోతున్నారు:– ఎన్‌జివోల తరపున శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు యిలా అన్నారు:– "ఆంధ్రరాష్ట్రం ఏర్పడి బాక్షు డ్యూటీలో చేరేవరకూ, ఎన్‌జివోలకు అన్ని విధాల సహాయం అందుతుంది." అద్భుతమైన ప్రకటన:– ఎవరో సాధారణ రాజకీయ నాయకుడు, అలాంటి ప్రకటనచేస్తే పట్టించుకోనక్కరలేదు:– శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారివంటి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అలా ప్రకటించడం విచిత్రమూ, విషాదకరమూ:– రెడ్డిగారు అంత బచ్చితనంగా ఎలా చెప్పగలుగుతున్నారో తెలీదు – ఆంధ్రరాష్ట్రం వచ్చి తీరుతుందని భావంటదా?– పైగా ఆలస్యం జరగదు:– త్వరలో వచ్చేస్తుంది:– అంతవరకూ ఉద్యోగులు నమ్మె చేస్తారు.

భవితవ్యంలో ఏం జరుగుతుందో ఎవరూ నిశ్చయంగా చెప్పలేరు:– నేటి అయోమయ స్థితి పర్యవసానం చివరకు ఎలా ఉంటుందో అంచనా వెయ్యడం ఎవరి తరమూకాదు:–అందులోనూ కాంగ్రెస్ అవకాశవాదులు, పదవీ రాయుళ్ళు. ఏ క్షణంలో ఎలా మారిపోతారో వాళ్లకే తెలియదు:– ఏమో రాష్ట్ర విభజన జరగవచ్చును:– ఎప్పుడు జరుగుతుందో ఊహించడం బ్రహ్మతరం కాదు:– తీరాచేసి, విభజన అక్కరలేదనీ ఏవేవో మాసికలువేసి బండి నడిపించవచ్చుననీ కాంగ్రెస్ నాయకుల మధ్య ఒప్పందం కుదరవచ్చును:– అప్పుడు కథేలేదు – ప్రతిదీ యింత అయోమయంగా ఉంటే అర్థకులైన ఎన్‌జివోలను పెడదారి పట్టించి ఎంతకాలం వాళ్ళచేత సమ్మె చేయిస్తారు కాంగ్రెస్‌నాయకులు?– సుమారు మూడు లక్షల ఎన్‌జివోలకు [ఆంధ్రలో]సహాయం చెయ్యడమంటే మాటలా?– ఇంతవరకూ అందించిన సహాయం గురించీ, విశాలాంధ్ర సేకరణ గురించి, బోలెడంత గొడవ జరుగుతోంది:– నెలనెలా లక్షల రూపాయిలు యిచ్చినట్లు ప్రకటిస్తారు.– సహాయం మాత్రం అందడంలేదు:– లెక్కలడిగితే ఆగ్రహాలు వస్తున్నాయి:– యిది సామాన్య విషయంకాదు:– తెలంగాణా కాంగ్రెస్ నాయకులు తమ ప్రాంతం ఎన్‌జివోలకు అప్పుడే అరిచేతిలో వైకుంఠం చూపించేస్తున్నారు:– ఉద్యమంలో పాల్గొన్నవారికీ, తెలంగాణారాష్ట్రం వచ్చాక ఏమిచేమిటో యిచ్చేస్తారట:– నర్వాధికారాలూ తమవేనన్నట్లు మాటాడుతున్నారు:–నాలుగున్నర లక్షలఎన్‌జివోల ఉద్యోగాలతో వాళ్ల అర్థక కుటుంబాల ఆర్థిక స్థితిగతులతో,రాజకీయ నాయకులు యిలా చెలగాటమాడడం అమానుషం:–ఉద్యోగుల్నీ విద్యార్థులనూ యింతటితో విడిచిపెట్టి, తక్కిన ప్రజాబలంతో ఉద్యమాలు కొనసాగిస్తే బాగుంటుంది:– ప్రభుత్వోద్యోగులను యిలా రాజకీయాలలో దింపడం మున్ముందు ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు తెస్తుంది.

ఢిల్లీ లేఖ:

కేంద్రాన్ని ఎదుర్కొంటున్న సమస్య

(ఆంధ్రభూమి ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ. దేశంలో విచ్ఛిన్నకర ధోరణులు తలెత్తినాయి ప్రజాస్వామ్య రాజ్యమే మనిషి చెప్పుకునేవారే వేర్పాటు ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నారు

ఆంధ్ర ప్రదేశ్ ఒరిస్సా పంజాబ్ రాష్ట్రాలలో ప్రధానికి సవాలు ఎదురైంది ఆంధ్రలో సాగుతున్న వేర్పాటు ఉద్యమం తనకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమమే నని ప్రధాని స్వయంగా పత్రికా రాయు

ప్రధాని రాజకీయ విధానం ఇదివరకే పరిశీలకులకు స్పష్టమవుతున్నది అని విధానంలో భాగంగా అమె ఇదివరకే పెక్కు చర్యలను అమలు జరిపినది

దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ మనుగడకు కేంద్రం బలంగా ఉండాలన్నది ప్రధాని విధానాలలో ఒకటి జనసంఘం కూడా దాన్ని సమర్థిస్తున్నది రష్యాలో ఉన్న వ్యవస్థ మాదిరి వ్యవస్థను బలపరుచుకున్నారు రష్యాలో శ్రామిక రాజ్య వ్యవస్థ ఉన్నది జనసంఘమేమో మితవాద పక్షం కేంద్రం ఉండాలనే దాన్ని సమర్థిస్తున్నది వారు సోవియెట్ రష్యాలో ఉన్న వ్యవస్థ మాదిరి వ్యవస్థను బలపరుచుకున్నారు రష్యాలో శ్రామిక రాజ్య వ్యవస్థ ఉన్నది జనసంఘమేమో మితవాద పక్షం కేంద్రం ఉండాలనే దాన్ని సమర్థిస్తున్నది వారు కోరుకున్నట్టు ఒకటి కేంద్రం అంతబలంగా లేకపోవడం మరొకటి కారణాలు

అప్పుడు కేంద్రానికి పార్లమెంట్‌లో మెజారిటీ తక్కువగా ఉన్నందున కేరళ రాష్ట్రాలలో మార్క్సిస్టుల ఆందోళనను నిరోధించవలసివచ్చింది సమ్మెచేస్తున్న పక్షం అంతే తప్ప

1965 లోనే చాకసానితో సంప్రదింపు ముగిసిన వెంటనే రష్యా భారత ప్రభుత్వానికి ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్ విషయంలో కొన్ని సూచనలు తెలిసినది రక్షణ కమ్యూనికేషన్స్, విదేశాంగ వ్యవహారాలు కేంద్రం దగ్గర ఉంచుకుని తక్కిన అంశాల విషయంలో పూర్తి స్వతంత్రపాలనాధికారం ఇవ్వాలని సూచించినది కాని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆ సూచనకు సమ్మతించలేదు ప్రస్తుత వ్యవస్థను కొనసాగించడమే అమె విధానం

ఇక పంజాబ్ రాష్ట్రవిభజనను ప్రధాని అంగీకరించి హర్యానా పంజాబ్ రాష్ట్రాలను స్థాపించారంటే అప్పటి హోమ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా మాట ఇచ్చి ఉండటం ఒకటి కేంద్రం అంతబలంగా లేకపోవడం మరొకటి కారణాలు

అప్పుడు కేంద్రానికి పార్లమెంట్‌లో మెజారిటీ తక్కువగా ఉన్నందున బెంగాల్ కేరళ రాష్ట్రాలలో మార్క్సిస్టుల ఆందోళనను నిరోధించవలసివచ్చింది సమ్మెచేస్తున్న పక్షం అంతే తప్ప

1965 లోనే చాకసానితో సంప్రదింపు ముగిసిన వెంటనే రష్యా భారత ప్రభుత్వానికి ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్ విషయంలో కొన్ని సూచనలు తెలిసినది రక్షణ కమ్యూనికేషన్స్, విదేశాంగ వ్యవహారాలు కేంద్రం దగ్గర ఉంచుకుని తక్కిన అంశాల విషయంలో పూర్తి స్వతంత్రపాలనాధికారం ఇవ్వాలని సూచించినది కాని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆ సూచనకు సమ్మతించలేదు ప్రస్తుత వ్యవస్థను కొనసాగించడమే అమె విధానం

ఇక పంజాబ్ రాష్ట్రవిభజనను ప్రధాని అంగీకరించి హర్యానా పంజాబ్ రాష్ట్రాలను స్థాపించారంటే అప్పటి హోమ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా మాట ఇచ్చి ఉండటం ఒకటి కేంద్రం అంతబలంగా లేకపోవడం మరొకటి కారణాలు

అప్పుడు కేంద్రానికి పార్లమెంట్‌లో మెజారిటీ తక్కువగా ఉన్నందున బెంగాల్ కేరళ రాష్ట్రాలలో మార్క్సిస్టుల ఆందోళనను నిరోధించవలసివచ్చింది సమ్మెచేస్తున్న కేంద్ర ప్రభుత్వోద్యోగులపై చర్యతీసుకోవాలని కేంద్రహోంమంత్రి పంపినఆదేశాన్ని కూడ కేరళ ప్రభుత్వం ధిక్కరించినది అప్పుడే కేంద్ర రాష్ట్ర సంబంధాల సమస్య పై చర్చ ప్రారంభమైనది

రాజస్థాన్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో కూడా ఆ మధ్య ప్రధానికి క్లిష్టపరిస్థితి ఎదురైంది

పరోక్షంతర ఎన్నికల తరవాత లోక్‌సభలో తిరుగులేని మెజారిటీ లభించడంతో ప్రధాని ఒక్కరొక్కరుగా మొండిబారిపోతున్నారు దానినే నియంతృత్వి ధోరణి అని కొందరు విమర్శించారు ఒకనాడు ప్రజాస్వామ్యాన్ని బలపరిచి పరిరక్షించినవారే ప్రజాస్వామ్యమా అని గోలపెడుతున్నారు

ఇప్పుడు కేంద్ర నాయకత్వాన్ని వేధిస్తున్న సమస్య అదే ప్రజాస్వామిక జీవన విధానాన్ని పరిపాలన చేయడానికి కట్టిన రాజ్యాంగాన్ని అవలంబించడమా విచ్ఛిన్నకర శక్తులకు లొంగిపోవడమా?

ఢిల్లీ చేనేత పారిశ్రామిక సమావేశానికి రాష్ట్ర ప్రతినిధివర్గం

హైదరాబాద్ ఫిబ్రవరి 26

కరీంనగర్ జిల్లాలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించి జరిపి తగు నిర్ణయాలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వ పక్షంగా అన్ని రాష్ట్ర చేనేత సహకార సంఘాల మూలమిలుల సంఘాల చేనేత కార్మిక డిరెక్టర్లు పవర్‌లూమ్ సంఘాల ప్రతినిధి కమిషనర్లు సంయుక్త సమావేశం ఈ రోజు రేపట్లో ఏర్పాటుచేశారు

ఈ సమావేశంలో పాలొనుటకుఇక్కడి నుండి ఈ రోజు ఒక ప్రతినిధివర్గం బయలుదేరి వెళ్ళింది

శ్రీయుతులు బి శ్రీరాములు పల్లిగెడ వీరమల్లయ్య రుద్ర శంకరయ్య రుద్ర లక్ష్మీనారాయణ సిరిపురం పోచయ్య పి శంకరయ్య గుజ్జల బాలయ్య కే రాజారాం, ఇ నారాయణ జిలా రామకృష్ణయ్య వందిత శివలింగం, బిలువేని సాంబయ్య కె రామచంద్రం, సాయిని శ్రీనివాస్, పాయి వెంకటేశం బి నిరంజన్ సిర్పయ్య ఈ ప్రతినిధివర్గంలో సభ్యులుగా వున్నారు

ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ల గుర్తింపునకై అభ్యర్థన

హైదరాబాద్ ఫిబ్రవరి 26

ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ల సంఘం అధ్యక్షుడు జాతీయ సభ్యుడు డాక్టర్ పి వి కృష్ణారావు కార్యదర్శి డాక్టర్ ఆర్ సంపూర్ణం ఇటీవల రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఆర్ కె శాస్త్రిని కలిసి ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్లకు త్వరలో గుర్తింపు విధానాలని అభ్యర్థించారు

ప్రైవేట్ ప్రాక్టీసుకు అనుమతినూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు దుర్వినియోగమైనందుకే గుర్తింపు విధానాలని వారు కోరారు

ఆంధ్ర ప్రాంతంలో శాంతి కోసం తెలంగాణాను బలిపెట్టరాదు

నిర్వూర్ సదస్సులో హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 26

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమంనుండి కాంగ్రెసీయులను తప్పించి ఆ ప్రాంతములో శాంతినెలకొల్పడానికై తెలంగాణాను తాకట్టుపెట్టే హక్కు అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని తెలంగాణా ప్రజాసమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్ రమవీరరావు విశదం చేసారు

తెలంగాణాలో ప్రశాంత వాతావరణాన్ని చూసి ఈ ప్రాంతప్రజల అభిప్రాయం పెరగాలని నమ్మతిసారని అనుకోరాదనిఆయన హెచ్చరించారు

అదిలాబాద్‌జిలా నిర్మల్‌లో ప్రజా సమితి ఆధ్వర్యాన ఏర్పాటయినసదస్సులో మాట్లాడుతూ విశాలాంధ్ర నిరంతర పోరాటాలనుండి ప్రభుత్వ నిర్వాహణలో ఉన్న నిర్మల్ పేపర్‌మిల్స్ నిర్మల్ సిల్క్ పరిశ్రమలను ఈనాడు పోలిస్తు రాష్ట్రంలో ప్రయివేట్ యూనిట్లకు అప్పగించవలసిన అగత్యమేమి వచ్చినదని ఆయన ప్రశ్నించారు

తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ప్రజాసమితిని మరింత పటిష్టపరచాలని చేయవలసిందిగా ప్రజలనుకోరారు ప్రత్యేక రాష్ట్రాలాభాన్ని అతిత్వరితీకరించడానికై తెలంగాణా అంతటా గ్రామసభలు సదస్సులు ఏర్పాటు చేయాలని ఆయన పూనించారు

గతంలో తెలంగాణా ప్రజలను దగాచేసి ఈనాడు తెలంగాణా కాంగ్రెస్‌పోరాటంపేరుతో ప్రత్యేక రాష్ట్రోద్యమంలో తొరిబడ స్వార్థపర శక్తులుండి జాగ్రత్త వహించాలని కార్యకర్తలు ప్రజలను హెచ్చరించారు

ప్రజాసమితి నాయకులు శ్రీయుతులు ఇవి వద్యనాథం, ఎస్ హరి, విద్యార్థి నాయకులు శ్రీ వెంకటరావు పాగర్ అదితిదేవులు వసంగించారు

దాదాపు పదివేలమంది కార్మికులు అదితిదేవులు హాజరైన ఈ సదస్సుకు శ్రీ వర ప్రసాద్ అధ్యక్షతవహించారు

శ్రీ శ్యామసింగ్ వందన సమర్పణ చేసారు

సి. సుబ్రహ్మణ్యంపై సభా హక్కుల తీర్మానం

లోక్‌సభకు నేడే ప్రభుత్వ సమాధానం సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 (యు ఎన్ ఐ)

మారుతీ కారు ప్యాక్టరీ వ్యవహారాన్ని పురస్కరించుకొని కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంపై రక్షణ ఉత్పత్తులశాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లాపై ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్ ఎస్ మిశ్రా లేవదీసిన సభా హక్కుల భంగం తీర్మానంపై త్వరగా రూలింగ్ ఇవ్వాలని ప్రతిపక్ష సభ్యులు నేడు స్పీకర్‌ను కోరారు

ప్రభుత్వ సమాధానంకోసం నిరీక్షిస్తున్నానని స్పీకర్ చెప్పగా దానికొక గడువు నిర్ణయించాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు

ప్రభుత్వం తన సమాధానాన్ని దీనికి సంబంధించిన ఇతర సమాచారాన్ని రేపు సరకు అందజేసుందని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కె. రమురామయ్య చెప్పారు

సభా హక్కులకు భంగం కలిగించిన ఇద్దరు మంత్రులకు సమాధానా మివ్వడానికి ఎక్కువ వ్యవధి ఇవ్వరాదని ఈ తీర్మానం ప్రతిపాదించిన శ్రీ మిశ్రా అన్నారు

12 రాష్ట్రాలభూకమతాల బిల్లులు రాష్ట్రపతి ఆమోదానికి నివేదన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26 (పి టి ఐ)

పన్నెండు రాష్ట్రాలు భూకమతాల గరిష్ఠపరిమితుల బిల్లులను రాష్ట్రపతి ఆమోదంకోసం పంపినట్టు నేడు లోక్‌సభలో లిఖితపూర్వకంగా తెలియ చేసారు

గతకొన్ని సంవత్సరాలుగా అమలులో ఉన్న భూకమతాల గరిష్ఠ పరిమితుల చట్టంవల్ల వివిధ రాష్ట్రాలలో 10 లక్షల హెక్టార్లభూమి అదనంగా లభించినదని ఇందులో 50 లక్షల హెక్టార్లభూమి పంపిణీ చేయడం పూర్తిఅయినదని ప్రభుత్వం కలిపితికి.

దురాణాలు 7 గంటలకు మూసివేసే ఉత్తర్వు

అత్యంతరాలు ఉ. టే

తెలియపరచాలని సూచన

ఆంధ్రభూమి వార్తలు

హైదరాబాద్ ఫిబ్రవరి 26

రాష్ట్రంలో అన్ని దుకాణాలు సంస్థలు సాయంత్రం 7 గంటలకు మూసివేయాలని దుకాణాలు సంస్థల చట్టంలోని 4వ, 11వ సెక్షన్‌ల కింద రాష్ట్ర గవర్నర్ జారీ చేయబోతున్న ఉత్తర్వు ముసాయిదాను హోమ్ శాఖ వారు నేడు లేబర్ కమిషనర్ ద్వారా ప్రచురించారు

ఈ ఉత్తర్వు మార్చి 10వ తేదీనాడు జారీ అయ్యాక కాని అమలులోకివస్తుంది ఆరు నెలల వరకు అమలులో ఉండవచ్చు పెట్రోల్ పంపులు హోటళ్ళు సినిమాలు మందుల దుకాణాలతప్ప తక్కిన అన్ని దుకాణాలు సంస్థలకు వర్తించవి పెట్రోల్ సంస్థలు పాలికి వేరే నియమాలు నిర్దేశిస్తారు

ఈ నిర్బంధంపట్ల ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నా, సలహాలు ఇవ్వదలచినా ఆ తేదీలోపల లేబర్ కమిషనర్‌కు తెలియపరచాలి

ఆంధ్ర ప్రాంతంలో శాంతి కోసం తెలంగాణాను బలిపెట్టరాదు

నిర్వూర్ సదస్సులో హెచ్చరిక

హైదరాబాద్, ఫిబ్రవరి 26

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమంనుండి కాంగ్రెసీయులను తప్పించి ఆ ప్రాంతములో శాంతినెలకొల్పడానికై తెలంగాణాను తాకట్టుపెట్టే హక్కు అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని తెలంగాణా ప్రజాసమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్ రమవీరరావు విశదం చేసారు

తెలంగాణాలో ప్రశాంత వాతావరణాన్ని చూసి ఈ ప్రాంతప్రజల అభిప్రాయం పెరగాలని నమ్మతిసారని అనుకోరాదనిఆయన హెచ్చరించారు

అదిలాబాద్‌జిలా నిర్మల్‌లో ప్రజా సమితి ఆధ్వర్యాన ఏర్పాటయినసదస్సులో మాట్లాడుతూ విశాలాంధ్ర నిరంతర పోరాటాలనుండి ప్రభుత్వ నిర్వహణలో ఉన్న నిర్మల్ పేపర్‌మిల్స్ నిర్మల్ సిల్క్ పరిశ్రమలను ఈనాడు పోలిస్తు రాష్ట్రంలో ప్రయివేట్ యూనిట్లకు అప్పగించవలసిన అగత్యమేమి వచ్చినదని ఆయన ప్రశ్నించారు

తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ప్రజాసమితిని మరింత పటిష్టపరచాలని చేయవలసిందిగా ప్రజలనుకోరారు ప్రత్యేక రాష్ట్రాలాభాన్ని అతిత్వరితీకరించడానికై తెలంగాణా అంతటా గ్రామసభలు సదస్సులు ఏర్పాటు చేయాలని ఆయన పూనించారు

గతంలో తెలంగాణా ప్రజలను దగాచేసి ఈనాడు తెలంగాణా కాంగ్రెస్‌పోరాటంపేరుతో ప్రత్యేక రాష్ట్రోద్యమంలో తొరిబడ స్వార్థపర శక్తులుండి జాగ్రత్త వహించాలని కార్యకర్తలు ప్రజలను హెచ్చరించారు

ప్రజాసమితి నాయకులు శ్రీయుతులు ఇవి వద్యనాథం, ఎస్ హరి, విద్యార్థి నాయకులు శ్రీ వెంకటరావు పాగర్ అదితిదేవులు వసంగించారు

దాదాపు పదివేలమంది కార్మికులు అదితిదేవులు హాజరైన ఈ సదస్సుకు శ్రీ వర ప్రసాద్ అధ్యక్షతవహించారు

శ్రీ శ్యామసింగ్ వందన సమర్పణ చేసారు

సి. సుబ్రహ్మణ్యంపై సభా హక్కుల తీర్మానం

లోక్‌సభకు నేడే ప్రభుత్వ సమాధానం సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 (యు ఎన్ ఐ)

మారుతీ కారు ప్యాక్టరీ వ్యవహారాన్ని పురస్కరించుకొని కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంపై రక్షణ ఉత్పత్తులశాఖ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లాపై ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్ ఎస్ మిశ్రా లేవదీసిన సభా హక్కుల భంగం తీర్మానంపై త్వరగా రూలింగ్ ఇవ్వాలని ప్రతిపక్ష సభ్యులు నేడు స్పీకర్‌ను కోరారు

ప్రభుత్వ సమాధానంకోసం నిరీక్షిస్తున్నానని స్పీకర్ చెప్పగా దానికొక గడువు నిర్ణయించాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు

ప్రభుత్వం తన సమాధానాన్ని దీనికి సంబంధించిన ఇతర సమాచారాన్ని రేపు సరకు అందజేసుందని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కె. రమురామయ్య చెప్పారు

సభా హక్కులకు భంగం కలిగించిన ఇద్దరు మంత్రులకు సమాధానా మివ్వడానికి ఎక్కువ వ్యవధి ఇవ్వరాదని ఈ తీర్మానం ప్రతిపాదించిన శ్రీ మిశ్రా అన్నారు

క్రీడాభూమి

మహేంద్రజీ యాదవ్ స్మారక కబడ్డీ పోటీలు:

విక్టరీ ప్లెగ్రౌండ్, కార్వాన్ జట్లు సెమీఫైనల్స్ చేరిక

హైదరాబాద్ ఫిబ్రవరి 26

జాంబాగ్‌లోని యాదవ సంఘం ఆధ్వర్యాన జరుగుతున్న మహేంద్రజీ యాదవ్ స్మారక "ఎ" డివిజన్ కబడ్డీ పోటీల క్వార్టర్ ఫైనల్స్‌లో నేడు విక్టరీ ప్లెగ్రౌండ్ జట్టు ఆర్ టి ఆర్ పి ని 29–12 స్కోరుతో ఓడించింది విక్టరీ ప్లెగ్రౌండ్ జట్టులో టి ప్రదీప్‌రాజ్ గోవిందరాజ్ హరినింగ్ ప్రతిభావంతంగా ఆడారు

క్వార్టర్ ఫైనల్స్ రెండవ పోటీలో విరాటిమన్యుజట్టు యంగ్ సెవెన్‌ను 18–4 పాయింట్ల తేడాతో ఓడించింది

మూడవ క్వార్టర్ ఫైనల్స్ పోటీలో కార్వాన్ జట్టు శ్రీ కృష్ణాకర్ "బి" జట్టుకు మధ్య జరిగింది కార్వాన్ జట్టు 32–22 స్కోరుతో గెలుపొందింది

క్వార్టర్ ఫైనల్స్ నాల్గవ పోటీలో శ్రీ కృష్ణా కర్ "గ్రీన్" జట్టు జమదగ్ని వ్యాయామశాలను 46–31 స్కోరుతో ఓడించింది

నిన్న జరిగిన పి క్వార్టర్ ఫైనల్స్ వివరాలివి

వి వి జట్టు చంచలగూడ అర్మీస్‌ను 40–12 స్కోరుతోను యంగ్ సెవెన్ జట్టు నేవల్ స్పోర్టింగ్‌ను 88–18 స్కోరుతోను జమదగ్ని వ్యాయామశాల జట్టు కుంచర్లగూడను 48–20 స్కోరుతోను, కార్వాన్ "ఎ"జట్టు కుంచర్లగూడ "బి"ను 43–18 స్కోరుతోను ఆర్ టి ఆర్ సి జట్టు కార్వాన్ "ఎ"ని 87–4 స్కోరుతోను విరాటిమన్యుజట్టు ఆర్ సి సి జట్టును 28–0 స్కోరుతోను ఓడించాయి

* * *

టేబుల్ టెన్నిస్ రెండవ టెస్ట్‌లో జపాన్ విజయం

మద్రాసు, ఫిబ్రవరి 26 (యు ఎన్ ఐ)

నేడిక్కడ జరిగిన రె

'సోషలిజం నినాదాలు వల్లించినా విప్లవాత్మక మార్పులకు వ్యతిరేకం'

కాంగ్రెస్ పార్టీపై మధులిమాయె విమర్శ

కలకత్తా, ఫిబ్రవరి 26 (యు ఎన్ ఐ)

అధికారాన్నంతా కేంద్రీకృతం చేయాలన్న కాంగ్రెస్ పోకడలు ప్రతిపక్షాలపట్ల ఏ మాత్రం గౌరవం ప్రదర్శించక పోవడం వల్ల ప్రజాస్వామ్యం మూల సూత్రాలకే ముప్పు ఏర్పడిందని సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయె నిన్న హెచ్చరించారు

శ్రీ లిమాయె ఇక్కడ సోషలిస్టుపార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీ అధినేత శ్రీమతి ఇందిరాగాంధీ సోషలిజం అంటూ గొంతు చించుకొని దారిద్ర్యానికి వ్యతిరేకంగా పోరాటం ప్రకటించినప్పటికీ వాస్తవంలో ఆ పార్టీ ఆ పార్టీ నాయకులు వివరాత్మక మార్పులకు వ్యతిరేకమని చెప్పారు

దారిద్ర్యంపై పోరాటం దరిద్రులకు జీవనం పెరుగుదలకు దారితీసి దని, తత్ఫలితంగా ధనవంతులకు పేదలకుమధ్య అంతరం మరింత ఎక్కువైందని ఆయన అన్నారు.

రాజకీయ భేదాలు యావన్మందినీ నిర్నిబంధంగా విడుదలచేయాలని నిర్బంధంలో ఉన్న నక్సలైట్లపట్ల పోలీసులు అమానుషంగా ప్రవరిస్తున్నందున నక్సలైట్ల విషయంలో మానవతా దృక్పథం ప్రదర్శించాలని శ్రీ లిమాయె కోరారు.

మితవాద కమ్యూనిస్టుపార్టీని ప్రవేశించి ఆపార్టీ సోషలిస్టు సిద్ధాంతాలు వల్లించి నప్పటికీ ధనవంతుల ప్రయోజనాలను కాపాడడానికి ఎలవు దూ శ్రద్ధచూపుతూందనీ ఆపార్టీ అనేకు ఉదేశాలిటిలో కొరికి ఎన్ జ వోల సమస్య విషయంలో తేటతెల్లమౌతున్నదని శ్రీ లిమాయే చెప్పారు

బ్యాంకుల సిబ్బంది సమస్యలపై చర్చల యంత్రాంగ లో మార్పు

ఎన్.టి.ఆర్ ప్రభుత్వ కేంద్ర కార్యవర్గ సూచన

జైపూర్, ఫిబ్రవరి 26 (యు ఎన్ ఐ)

బ్యాంకుల సిబ్బంది సమస్యలపై చర్చల యంత్రాంగం పునర్వ్యవస్థీకరించాలని భారతీయ బ్యాంకుల సంఘం బ్యాంకుల యాజమాన్యాల జాతీయ సంస్థలు నిర్వహించవలసిన పాత్రతను పునర్నిర్ణయించాలనీ పారిశ్రామిక సంబంధాల విధానంలో మార్పులు తేవాలని ఇక్కడి గత మూడు రోజుల సమావేశాలలో చర్చలు ముగించిన బ్యాంకు కార్మికుల జాతీయ సంఘం కేంద్ర కార్యవర్గం సూచించింది.

భారతీయమజదూర్ సభ ప్రధానకార్యదర్శి పాల్లమెంటు సభ్యుడు శ్రీ డి బి తేగండి పత్రికా ప్రతినిధులకు ఈసమావేశాల నిర్ణయాలను గురించి వివరిస్తూ బ్యాంకు కార్మికుల జాతీయసంఘం ఈ మార్పులను సాధించటానికై ఆందోళన ఉధృతంచేస్తుందనీ బ్యాంకుల జాతీయకరణ ప్రయోజనాలను సాధించవలసినంచె ఈ మార్పులు అవసరమనీ అన్నారు

టి. వి. రాజు మృతిపట్ల రసమయి సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 26

రసమయి సాహితీ సాంస్కృతిక సంస్థ సభ్యులు ఇటీవల డాక్టర్ సి నారాయణ రెడ్డి అధ్యక్షతన సమావేశమై ప్రముఖ చలనచిత్ర సంగీతదర్శకులు స్వరచక్రవర్తి విదుదాంకితులు శ్రీ టి వి రాజు మృతిపట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

కుమారి గీత డెత ప్రార్థనతో ఈ సమావేశం ప్రారంభమైనది.

డాక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతిభ, మంచి మనసూరి, దుకలిగిన వ్యక్తి టి వి రాజని. ఇతర సంగీత దర్శకుల [illegible] దర్శకత్వంలోనే రికార్డయినాయనిఅన్నారు

డి. వి యస్ చిత్రం కోసం తాను వ్రాసిన 9 నిముషాల "వరూధిని" గేయ పాటికను రాజు తన సంగీత దర్శకత్వంతో అత్యద్భుతంగా తీర్చిదిద్దారని ఆయన అన్నారు

ఆయన అకాల మరణంపట్ల ఆయన కుటుంబ సభ్యులకు, ఆయనకుఅభిమానిచే మిత్రులకు శ్రీ నారాయణరెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

శ్రీమతి భారతి తన వక్తృత్వంలో టి వి రాజు సంగీత ప్రతిభను కొనియాడుతూ ఆయన నాలుగు కాలాలపాటు నిలిచిపోయే రాగాలు సృష్టించారని అన్నారు

సంస్థ కార్యదర్శి శ్రీ ఎమ్ కె రాము, టి వి. రాజు మరణంపట్ల విచారం వ్యక్తం చేస్తూ శ్రీ ఎన్.టి. రామారావు, సి నారాయణరెడ్డి స్వరీయ టి వి రాజు తీసిన కతో రూపొందిన చిత్రాలు ఏంతో ప్రజాదరణ పొందాయన్నారు.

సమావేశంలో రాజు ఆత్మశాంతికై రెండు నిముషాలు మౌనం పాటించారు

వరంగల్ జిల్లాలో తొమ్మిది వాసెక్టమీ కేంద్రాల నిర్వహణ

వరంగల్, ఫిబ్రవరి 26

మార్చి అఖరులోగా మొత్తం 12వేల వాసెక్టమీ ఆపరేషన్లను నిర్వహించాలనే లక్ష్యంతో ఈ నెల నుండి వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున కుటుంబనియంత్రణ శిబిరం ప్రారంభమైంది ఇంతవరకూ ఈ శిబిరం ఆధ్వర్యంలో ప్రారంభించిన 9 కేంద్రాలలోనూ మొత్తం 2800వాసెక్టమీ ఆపరేషన్లు నిర్వహించారనీ ఈ కార్యక్రమానికి ప్రజల ప్రోత్సాహం బాగానే కలిసున్నదని వరంగల్ జిల్లా ఆరోగ్యవైద్య శాఖ అధికారి తెలియ జేశారు

'రాష్ట్రవిభజన తప్ప వేరేమార్గం లేదు'

ఆంధ్రా యూనివర్సిటీ అధ్యాపకుల ప్రకటన

విశాఖపట్టణం, ఫిబ్రవరి 26 (పి టి ఐ)

ప్రస్తుత ప్రతిష్టంభనకు రాష్ట్రవిభజన తప్ప వేరేమార్గంలేదని ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని వివిధశాఖలఅధిపతులు రీడర్లు, లెక్చరర్లు 42 మంది విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్స్ ముగురు ప్రకటించారు.

రెండు చిన్నరాష్ట్రాలుగా విభజించిన ప్రభుత్వంచే ఉమ్మడిరాష్ట్రంలోనే ప్రజలకు కొన్ని అధికసౌకర్యాలు ఉంటాయనే విషయం తెలిసినప్పటికీ రాష్ట్రంలోని ప్రజలందరూ సమిక్యంగా ఉంటూ సమష్టి లక్ష్యసాధనకు ఏకోన్ముఖులై సాగించడానికి సిద్ధంగాఉన్నప్పుడే ఉమ్మడిరాష్ట్రంలోని ప్రయోజనాలు ప్రజలకు అందుతాయని వారు ఒక సంయుక్త ప్రకటనలో అన్నారు.

దీక్షిత్ ఆరోపణపై మార్క్సిస్టుల ఖండన

విజయవాడ, ఫిబ్రవరి 26 (యు ఎన్ ఐ)

ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటు చేయాలన్న కోర్కెతో ఆంధ్రప్రాంతంలో చెలరేగిన విధ్వంసకాండకు బాధ్యత మార్క్సిస్టులదే నని కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ చేసిన ప్రకటనను గర్హిస్తూ మార్క్సిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ మాకినేని బసవపున్నయ్య రాష్ట్ర కమిటి కార్యదర్శి శ్రీ ఎం. హనుమంతరావు నిన్న ఇక్కడ సంయుక్త ప్రకటన జారీ చేశారు

బాసిపనికాలవల్ల తన అజ్ఞానాన్ని కాంగ్రెస్‌పార్టి రుజువు చేసుకోవడమేకాక పరిస్థితిని సరిగా అంచనా వేసుకోవడంలో కూడా విఫలమైనదని మార్క్సిస్టు నాయకులు తమ ప్రకటనలో చెప్పారు

ముల్కీ సంబంధనేతకు పనుత సంక్షోభానికి పరిష్కారం మారంగా రాష్ట్ర విభజనకు మార్క్సిస్టుపార్టి వ్యతిరేకమనీ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

తుమ్మలబస్తీలో వ్యాయామ శాల నిర్మాణానికి యువకుల నిర్ణయం

హైదరాబాద్ ఫిబ్రవరి 23

తుమ్మలబస్తీ విజయ దరితి సేవయువక సంఘం ఎన్నికల శ్రీరామమూర్తి అధ్యక్షతన ఇటీవల ఇక్కడ జరిగాయి కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికయినారు

అధ్యక్షులు శ్రీ తుమ్మూరి రామచందర్ ఉపాధ్యక్షులు శ్రీ పులి చేరాలు కార్యదర్శి శ్రీ తుమ్మూరి బలరామ్ ఉపకార్యదర్శి శ్రీ పోతా సత్యనారాయణ, కోశాధికారి శ్రీ మదునాల కృష్ణ ఆటలకార్యదర్శి శ్రీ గోరింకల జ్ఞానేశ్వర్ పూజారి శ్రీ పూన జగన్ దాస్ ఎన్నికయినారు

సభ్యులు శ్రీయుతులు మదునాల దయాశంకర్, అవుల రామమూర్తి చింతల బస్యానందం పూస సత్యనారాయణ

బస్తీలో వ్యాయామశాల నిర్మించవలెనని ఈ సమావేశం నిర్ణయించారు

ప్రత్యేక తెలంగాణా కోరుతూ మదూరుసమితి తీర్మానం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26

మదూరు పంచాయతీసమితిసభ్యులు ఇటీవలసమావేశమై ప్రత్యేకతెలంగాణా రాష్ట్రం ఏర్పాటును కోరుతూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించారు

ఈ తీర్మానాన్ని గోకుల్‌నగర్ సర్పంచ్ శ్రీ గోవర్ధన్‌రెడ్డి ప్రవేశపెట్టగా పోతురెడ్డిపల్లి సర్పంచ్ శ్రీ శంకర్ రెడ్డి బలపరిచారు

ఇది పాలకులకు చెందిన ప్రజల వేళ్ళాటను కోరుతున్న దృష్ట్యా తక్షణం రెండు రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని ఆ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు

అనాథబాలల పోషణకు రాయపూర్‌లో ప్రభుత్వ ఏర్పాట్లు

రాయపూర్, ఫిబ్రవరి 26 (పి టి ఐ)

రాయపూర్‌లో రోడ్డుపక్కన కాలిబాటలపైనున్న నివసిస్తున్న 22 మంది అనాథబాలలను రాయపూర్ పోలీసులు మొన్న ఏరితెచ్చి ప్రభుత్వఖర్చుతో వారి సంక్షేమానికై తగు ఏర్పాటు చేసున్నారు. 1970 మధ్య వరకే పోలీసువర్గం కింద రాత్రిపూట రోడ్ పక్కన కాలిబాటలపై పడుకొని నిద్రపోతున్న ఆబాలలను పోలీసులు పోరి పట్టుకొని తమ బ్యాన్లలో ఎక్కించుకొని తీసుకొనివచ్చారు. వారిలో కరణార్థులు శిబిరానికిచెందిన ఏడుగురు బాలలను తర్వాత మూడు శరణార్థుల శిబిరం అధికారులకు అప్పజెప్పారు మిగతా 15 మంది బాలలోనూ ఐదుగురు బాలికలు, పదిమంది బాలురుఉన్నారు వీరికి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ నిర్వహణలో నున్న బాలల వసతి గృహంలో ప్రభుత్వఖర్చులో విద్యావసతి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

పే అండ్ అకౌంట్స్ ఆఫీసుకు బిల్లులు సమర్పించే గడువు

హైదరాబాద్, ఫిబ్రవరి 26

జంట నగరాలలోని వివిధ ప్రభుత్వశాఖల కార్యాలయాల ముఖ్యాధికారులు ప్రభుత్వ శాఖలకు వివిధ పనులను పొందగిని సరఫరా చేసిన సంస్థలో వ్యక్తులు తమకు మార్చి ఆఖరులోగా ముట్టవలసిన బిలుల తాలూకు డబ్బు చెల్లింపునకు తమ బిలులను పరిశీలనకూ ఆమోదానికి వీలుండేలా మార్చి 10వ తేదీలోగా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని అజంజాగేట్ సమీపానఉన్న పే అండ్ అకౌంట్స్ కార్యాలయంలో అందజేయాలనీ, బిలులు అందజేసిన వారం రోజులలోగా వాటికి సంబంధించిన చెక్కులు అలిస్తాయనీ 1972-73 సంవత్సరం తాలూకు ముట్టవలసిన డబ్బున కె చెక్కులను మార్చి 31లోగా తీసుకొనక పోయినపక్షంలో ఆ చెక్కులను రద్దు చేయవలసి యుంటుందనీ అందువల్ల తమకు సంబంధించిన చెక్కులను సకాలంలో పే అండ్ అకౌంట్స్‌కార్యాలయం నుండి తీసుకుని తర్వాత ఎట్టిఅసౌకర్యమూ లేకుండా చేయగోరుతున్నామని పే అండ్ అకౌంట్స్ అధికారి తెలియజేశారు.

1978 ఆసియాఆటల్లోసందర్భంగా రాష్ట్రపతి భవనంలో శ్రీ వి.వి. గిరి ప్రతినిధులకు అల్పాహార విందు చేసినప్పుడు హైదరాబాద్ ఉరూ దినపత్రిక "అంగారే" సంపాదకుడు శ్రీమోయిన్‌పాషాకి రాష్ట్రపతితో ముచ్చటిస్తున్న దృశ్యం

హ్యూస్టాన్‌లలో ఓకినోయ్ ప్రతినిధులపై దుండగుల దాడి

8 మందికి గాయాలు: ఉత్తరవియత్నామ్ తీవ్ర ఆక్షేపణ

హ్యూ, ఫిబ్రవరి 26 (ఎ పి)

హ్యూ దానాంగ్ నగరాలలో ఉత్తర వియత్నామ్ ప్రతినిధివర్గ సభ్యుల కార్యాలయాలపై కుర్రవుత్తూ వందలాదిజనం నిన్న జరిపిన దాడిలో ఆరుగురు ఎనిమిది మంది కమ్యూనిస్టు పతినిధులు ఇద్దరు దక్షిణవియత్నామ్ పోలీసులు గాయపడ్డారు

గాయపడినవారు యుద్ధ విరమణ ఒప్పందం పర్యవేక్షణకు నాలుగుపక్షాలతో ఏర్పాటైన సంయుక్త సైనిక కమిషన్‌కు చెందిన ఉత్తర వియత్నామ్ ప్రతినిధులు

హ్యూనగరంలో జరిగిన దాడిలో ఉత్తర వియత్నామ్ ప్రతినిధులు ఆరుగురు గాయపడ్డారనీ వారిలో ముగ్గురికి బలమైన గాయాలు తగిలాయనీ అమెరికన్ సైనిక వర్గాలవారు చెప్పారు దక్షిణ వియత్నామ్ మిలిటరి పోలీసు ఒకరికి కూడా గాయాలు తగిలాయి

దానాంగ్‌లో ఇద్దరు ఉత్తర వియత్నామ్ ప్రతినిధులు ఒక పోలీసు గాయపడ్డారని అమెరికన్ వర్గాలవారు తెలిపారు

ఈ దారుణ్య దర్శలకు దక్షిణ వియత్నామ్ ప్రభుత్వ ఆమోదం ఉన్నదా అనే అంశం వెంటనే స్పష్టంగా తెలియడంలేదు కాని ముందుగా వేసుకున్న పథకం ప్రకారం దాడులు జరిగినట్లు కనిపిస్తున్నది రెండు నగరాలలోను ప్రదర్శకులు "కమ్యూనిస్టులు నశించాలి". "ఉత్తర వియత్నామ్ వియత్నాంగ్ ప్రతినిధులు వెళ్ళిపోండి" అనే నినాదాలు చేసుకొన్నారు

సంయుక్త కమిషన్‌కు చెందిన అమెరికన్ దక్షిణ వియత్నామ్ ప్రతినిధులు లోడ్ సి కన్నద్వారా విజ్ఞప్తి చేసిన పిదప ఆన సమూహం చెదరిపోయినది

హానోయ్ నిరసన

హానోయ్: సైగాన్ ప్రభుత్వ అండదండలతోదుండగులముఠాఉత్తరవియత్నాం ప్రతినిధులపై దాడి జరిపి ఐదుగురు ప్రతినిధులపై దెబ్బలుపడేలాగుచేసుకున్నారని ఉత్తర వియత్నామ్ తీవ్రంగా నిరసన ప్రకటించినది రేడియో సైగాన్ సైనిక దుస్థితిని ఇంకా అనేక వసంతాలను దుండగులు తీసుకెళ్ళారనికూడా ఉత్తర వియత్నామ్ వారా సూచించారు.

చెనాపాలనాబాధ్యతలు యువకులకు ఇవ్వాలని చౌఎన్‌లై సూచన

టోక్యో, ఫిబ్రవరి 26 (ఎ పి)

చైనా అగ్రనాయకులందరూ వృద్ధులైనందున, ఇక వారు తమ పదవులను యువతరానికి అప్పగించాలనీ ప్రధాని చౌఎన్‌లై అన్నట్టు పెకింగ్‌లోని జపాన్ ప్రతినిధులేకరులు తెలిపారు

"నాకు ఇప్పుడు 75 సంవత్సరాల వయస్సు వచ్చింది ప్రధానిపదవి చేపట్టి ఇప్పటికి 24 సంవత్సరాలైంది వృద్ధులమైనమేముఇకమీబాధ్యతలనుఅప్పగించాలి' అని జపాన్ యువకులబృందంతో మాటాడుతూ చౌఎన్‌లై అన్నట్టు అవిలేకరులు తెలిపారు

రాష్ట్ర విభజనకు ముస్లిమ్‌లీగ్ నాయకుని విజ్ఞప్తి

కోజికోడ్, ఫిబ్రవరి 26 (పి టి ఐ)

ఉభయ ప్రాంతాల ప్రజలు కోరుతున్న రాష్ట్రాల ఆంధ్రప్రదేశ్ విభజనకు సత్వరమే అంగీకరించవలసిందని జాతీయ ముస్లిమ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి ఇబ్రాహిమ్ సులేమాన్ సయీత్ విజ్ఞప్తి చేసారు

ఆంధ్రప్రాంతంలోని ప్రస్తుత పరిస్థితి ఇంతేమా తంకొనసాగనివ్వరాదనీ దౌర్జన్యకాండనూ, రక్తపాతాన్ని అరికట్టడానికి కేంద్రం సత్వరమే చర్యలు గైకొనాలని ఆయన సూచించారు

వచ్చేనెలలో సెవెన్‌స్టార్ సిండికేట్ ఆధ్వర్యాన సాంస్కృతిక కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 26

ప్రపంచ నలుదిక్కుల రవీంద్ర భారతిలో సెవెన్‌స్టార్ సిండికేట్ ఆధ్వర్యాన సంగీత నృత్య కార్యక్రమాలు జరుగుతాయి

పటలో శ్రీ భవాని విజయకుమార్ శ్రీ నరసింహకుమార్ శ్రీ భవాని కాంతకుమార్ కుమారి యస్ విజయలక్ష్మి సుజాత జ్యోతి మణిక్యాంబ రాధ విజయశ్రీ సురేఖ మనోరమ పాల్గొంటారు

సరీన్‌కు కల్వకుర్తి వ్యవసాయదారుల మెమొరాండం

హైదరాబాద్, ఫిబ్రవరి 23

కల్వకుర్తి తాలూకా వ్యవసాయదారి విద్యుచ్ఛక్తి విసియాగదార్ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యడ్మ కృష్ణారెడ్డి సంయుక్త కార్యదర్శి శ్రీ పి జగన్‌మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్ సి సరీన్‌కు ఒక మెమొరాండమ్ సమర్పించారు

మొత్తం తాలూకాలో బావుల కింద 8వేల 600ఎకరాలు సాగవుతున్నాయని అయితే విద్యుచ్ఛక్తి కొరతవల్ల అవి పూర్తిగా సంతృప్తిపరచడం సాధ్యంకాదు ప్రమాదం పొంచివున్నదని వారు ఆ మెమొరాండమ్‌లో పేర్కొన్నారు

గత 15 రోజులనుండి మానని దొరకని కారణంగా ఆయిలు ఇంజన్ల సహకారంతో 6 వేల ఎకరాలలో వేసిన పంటలు పూర్తిగా దెబ్బతినిపోయాయని వారు పేర్కొన్నారు

విద్యుచ్ఛక్తి కొరత వలన బావులను లోతు తవ్వించడానికి సంబంధించిన కార్యక్రమాలు సంభవించిపోయాయి. దీనివల్ల ఎందరో కార్మికులు నిరుద్యోగంతో అనేక బాధలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు

విద్యుచ్ఛక్తి సరఫరాను మెరుగుపరచి వ్యవసాయదారులను కార్మికులను సంతోషపరచవలసిందిగా వారు మెమొరాండమ్‌లో సరీన్‌కు విజ్ఞప్తి చేశారు

కేరళ మంత్రి వర్గంలో కోయాస్తానే ముస్లింలీగ్ ప్రతినిధి ఎంపిక

కోజికోడ్, ఫిబ్రవరి 25 (యు ఎన్ ఐ)

లోక్‌సభకు ఎన్నికైన విద్యాశాఖ మంత్రి శ్రీ సి హెచ్. మహమ్మద్ కోయాస్తానే కేరళ మంత్రి వర్గంలో ముస్లిమ్‌లీగ్ ప్రతినిధిగా శాసన సభ్యుడు శ్రీ వక్కేరి అహమద్ కుట్టి పేరును రాష్ట్ర పార్టీ సమావేశంలో నిన్న నామినేట్ చేశారు

ఢిల్లీ-బొంబాయిమధ్య వాహనాల రాకపోకలకు అంతరాయం

భోపాల్, ఫిబ్రవరి 26 (పి టి ఐ)

ఇక్కడకు సమీపంలోని చంబల్ వంతెన వగళ్ళు చూపడంతో ఢిల్లీ బొంబాయిమధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి

ఒక స్తంభం కుంగిపోవడంతో వంతెన పశ్చిమభాగంలో పెద్ద పెద్ద వగళ్ళు చూపి చిక్కుకుపోయినది

కిందటి వరాకాలంలోనే వగళ్ళు కనుపించగా అప్పటికి బాటిని పూడ్చివేసి ఊరుకున్నారు,

కోటి లక్షల వ్యయంతో నిర్మించిన యీ వంతెనకు 1960లో జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు.

'ఆంధ్రప్రదేశ్ సమస్య విదర్భ, సౌరాష్ట్రలకు భిన్నమైనది'

జనసంఘ్ నాయకుడు వాజపేయి ప్రకటన

షిమోగా, ఫిబ్రవరి 26 (పి టి ఐ)

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు మళ్ళీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని జనసంఘ్ నాయకుడు వాజపేయి సూచించారు

అటువంటి కమిషన్ ప్రకటించే నియాలకు తమ పార్టి కట్టుబడి ఉండగలదని నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాటాడుతూ ఆయన చెప్పారు

ప్రత్యేకాంధ్ర సమస్యతో రాజకీయ నాయకులకు సంబంధం ఉన్నదనే ఆరోపణను ప్రస్తావిస్తూ, కేంద్రానికి "అంత ధైర్యం" ఉంటే గోవాలోవలె ఆ సమస్యపై ప్రజాభిప్రాయసేకరణ జరపవచ్చని ఆయన అన్నారు

ఆంధ్ర తెలంగాణ ఉభయ ప్రాంతాల ప్రజలూ రాష్ట్ర విభజనను కోరుతున్నందున ఆ సమస్యను విదర్భ సౌరాష్ట్ర సమస్యలకు పూర్తిగా తేడా ఉన్నదని ఆయన చెప్పారు.

"దేశ ద్రోహుల"తో కూడిన పార్టీలుగా ప్రతిపక్ష పార్టీలను ప్రధాని నిందించారని వానిని ఉపసంహరించుకొంటే తప్ప ప్రభుత్వంతో సహకరించడమనే ప్రసక్తి లేదని విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన అన్నారు.

భూసంస్కరణల సత్వర అమలుకై కరీంనగర్ జిల్లా రైతుల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, ఫిబ్రవరి 26

కరీంనగర్ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన 2వేల మంది వ్యవసాయ కూలీలు రైతులు వివిధస్థితులకు సంబంధించిన వారు ఇటీవల ఊరేగింపుగా వచ్చి కలెక్టరేట్‌కు మెమొరాండం సమర్పించారు భూసంస్కరణలు సత్వరంగా అమలు జరిపాలనీ, పారిజనులకు ఇళ్ళస్థలాలు కేటాయించాలనీ, ధరలను అదుపులోనికి తెచ్చుకొని రాలాలని, కరువు నివారణ కార్యక్రమాలను సత్వరంగా అమలు జరపాలని, విద్యుచ్ఛక్తి, డీజిల్ ఆయిల్ వంటి ముఖ్యవస్తువులు సకాలంగా సరఫరా జరిగేటు చూడాలని కోరారు

ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ సి హెచ్ పెంకటరామారావు, శాసన సభ్యుడు శ్రీ బద్దం ఎల్లారెడ్డి, సి హెచ్ రాజేశ్వరరావు ప్రసంగించారు.

లిబియా విమాన ప్రయాణీకులకు ఇజ్రాయిల్ పరిహారం

జరూసలేమ్, ఫిబ్రవరి 26 (ఎ ఎఫ్ పి)

గత బుధవారంనాడు ఇజ్రాయిల్ విమానాలు లిబియా ప్రయాణికుల విమానాన్ని కూలివేసినప్పుడు మరణించిన వారి కుటుంబాలకు పరిహారం చెల్లించాలని ఇజ్రాయిల్ ప్రభుత్వం నిన్న నిర్ణయించినది మానవతా దృక్పథంతో ఇజ్రాయిల్ యీ నిర్ణయం గైకొన్నదని అధికార ప్రతినిధి చెప్పారు

ఉపరాష్ట్రపతి పాఠక్ 78వ జన్మదినం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 పి టి ఐ

ఉపరాష్ట్రపతి శ్రీ జి ఎస్. పాఠక్ నేడు 78వ జన్మదినోత్సవం జరుపుకున్నారు

హోమ్ మంత్రి శ్రీ దీక్షిత్, వినోద యాత్రా వ్యవహారాల మంత్రి శ్రీ కరణ్ సింగ్ ఉపరాష్ట్రపతికి జన్మదిన శుభాకాంక్షలందజేశారు

వేజ్ బోర్డు ఏర్పాటుకై ఎన్. యు. జె. విజ్ఞప్తి

లక్నో, ఫిబ్రవరి 26 (యు ఎన్ ఐ)

వర్కింగ్ జర్నలిస్టులకు మూడవ వేజ్ బోర్డును ఏర్పాటుచేయాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ యు జె) కార్యవర్గం కోరినది

కొత్తగా ఏర్పాటుచేసే వేజ్‌బోర్డులో తమ సంఘానికి ప్రాతినిధ్యం కల్పించాలని ఇక్కడ రెండురోజులపాటు సమావేశమైన ఎన్ యు జె కార్యవర్గం కోరినది. కొంకణ రైల్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని తూకా కోరారు.

నేడు నిజాం కళాశాల విద్యార్థుల సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 26

